**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేదీ : 12 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : చిత్తూరు జిల్లా నగరి, నారాయణవనం మండలాలలోని మరమగ్గాల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

గతంలో చేనేత కార్మికులుగా ఉండి, మరమగ్గం కార్మికులుగా మారిన వారి పరిస్థితి ప్రస్తుతం దయ నీయంగా ఉంది. చిత్తూరు జిల్లా నగరి, నారాయణవనం ప్రాంతాలలో సుమారు 20 వేల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. 50 వేల మరమగ్గాలు ఇక్కడ ఉన్నాయి.

అమెరికా, జపాన్ తదితర దేశాలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఏడాదికి రూ.100 కోట్ల రూపాయలకు పైగా వస్త్రాలను ఉత్పత్తి చేసి ఎగుమతి చేసిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది.

ప్రస్తుతం ఈ ప్రాంతంలో మరమగ్గాలు పనులు లేక ఆగిపోయి ఉన్నాయి. కరోనా లాక్‌డౌన్ ప్రభావం ఈ ప్రాంత ప్రజలపై గణనీయంగా పడింది.

గత ఎనిమిది నెలలుగా ఉత్పత్తులు నిలిచిపోయి మరమగ్గాల కార్మికుల బతుకు దుర్భరంగా ఉన్నది. ఆఖరుకు జీవించటానికి విధిలేక కుటుంబాలతో సహా పస్తులుండటం, పక్కనే ఉన్న చెన్నయ్ నగరానికి రోజు కూలీలుగా మట్టి పనికి, సెక్యూరిటీ గార్డులుగా, లిఫ్ట్ ఆపరేటర్లుగా ఆఖరుకు అడుక్కునే బిక్షగాళ్లుగా వలస వెళ్లిపోతున్నారు. కావున మరమగ్గ కార్మికులకు క్రింది సౌఖర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నాను.

**(1)** చేనేత కార్మికులకు అందిస్తున్న పథకం లాగే ఏడాదికి రూ.24 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మర మగ్గం కార్మికులకు వర్తింపజేయాలి.

**(2)** మరమగ్గ కుటుంబాలన్నింటికీ మనిషికి 10 కే.జి.ల చొప్పున ఏడాదిపాటు బియ్యం, నిత్యావసర వస్తువులను ఆరు మాసాలపాటు ఉచితంగా అందించాలి.

**(3)** ప్రతి కుటుంబానికి నెలకు రూ.7500/–ల చొప్పున ఆర్థిక సాయం అందించాలి.

**(4)** తమిళనాడు తరహాలో 750 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను మరమగ్గ కార్మికులకు అమలు పరచాలి.

**(5)** లాక్‌డౌన్ కాలానికి కరెంటు బిల్లులను పూర్తిగా రద్దు చేయాలి.

తమరు సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి